బాధిత కుటుంబానికి ఎస్పీ పరామర్శ

కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎస్పీ

వనపర్తి టౌన్, ఆగస్టు 18 : అనారోగ్యంతో మృతిచెందిన కానిస్టేబుల్ శ్రీనివాసులు కుటుంబాన్ని ఎస్పీ రావుల గిరిధర్ పరామర్శించారు. ముందుగా బాధితుల ఇంటి వద్దకు వెళ్లి శ్రీనివాసులు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.20వేల నగదును అందజేశారు. మరణించిన పోలీస్ కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. కానిస్టేబుల్ సతీమణి లక్ష్మి, కూతురు సాహితీని ఎస్పీ ఓదార్చారు. అంతకుముందు పోలీస్ అధికారలాంఛనాలతో శ్రీనివాసులు అంత్యక్రియలు నిర్వహించారు. ఆయనతో పాటు సీఐ నాగభూషణం, ఎస్సై శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య ఉన్నారు.

జోగులాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆలయంలో పూజలు చేస్తున్న వనపర్తి ఎస్పీ

అలంపూర్, ఆగస్టు 18 : అలంపూర్ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. ఆదివారం సెలవు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. నవ బ్రహ్మాలయా లతోపాటు ఆలయ సముదాయంలో పలు శివాలయాలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వనపర్తి ఎస్పీ గిరిధర్ కుటుంబ సభ్యులు, అటవీ శాఖ ఫైర్ డైరెక్టర్ జీవీ నారాయణ దంపతులు పూజలు నిర్వహించారు.

వీరికి ఆలయ ఈవో పురేందర్ కుమార్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. సోమవారం నైమిశారణ్య పీఠాధిపతులు బాల బ్రహ్మానంద సర్వసతిస్వామి అలంపూర్ క్షేత్రానికి రానున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. 'శక్తిపీఠ రహస్యాలు' అంశంపై ప్రవచనాలు ఉంటాయన్నారు.

కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ పరీక్షలు

ప్రతిభ కనబర్చిన కరాటే విద్యార్థులతో మాస్టర్లు

కొత్తకోట, ఆగస్టు18: పట్టణ కేంద్రంలోని బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం తైక్వాండో మార్షల్ ఆర్ట్స్' అకాడమీ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో కొత్తకోట, పాలెం, గోవిందహళ్లి గ్రామాలకు చెందిన 62మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో పాల్గొని ప్రతిభ కనబరిచినట్లు కోచ్‌లు శివశంకర్, పరుశురాం, రవి తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులు ప్రదానం అభినందించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు పెంటన్నయాదవ్, నరేందర్, శ్రీను, నరేశ్, సంతోష్, రమేశ్ రెడ్డి, శివ, వెంకటపతి, జగదీశ్, సురేశ్, ఆరీఫ్, అరవింద్, నవీన్ పాల్గొన్నారు.

ముస్తాబైన కృష్ణస్వామి ఆలయం

సద్దలోనిపల్లి కృష్ణస్వామి ఆలయానికి రంగులు వేసిన దృశ్యం

మల్దకల్, ఆగస్టు 18 : మండలంలోని సద్దలోనిపల్లి గ్రామంలో వెలిసిన కృష్ణస్వామి ఆలయాన్ని ఉత్సవాలకు ఆలయాధికారులు ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఆలయ సముదాయం, ఆలయ గోపురం, ముఖద్వారానికి రంగులు వేశారు. ఈనెల చివరి వారంలో జరిగే కృష్ణస్వామి జాతర ఉత్సవాలకు దేవాదాయశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామి దర్శనం కోసం వచ్చే భక్తులకు తాగునీటి వసతి, అలాగే భక్తులకు ఇబ్బందులు కల్గకుండా ఏర్పాటు చేస్తున్నారు.

అప్రమత్తంగా ఉండాలి

చిన్నంబావి, ఆగస్టు 18 : వానకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి రాజశేఖర్ అన్నారు. మండలంలోని అమ్మాయిపల్లి గ్రామంలో ఆదివారం వనపర్తి జిల్లా ఏఎల్‌హోటీమ్, స్థానిక వైద్య సిబ్బందితో ప్రతి ఇంటిని సందర్శించి జ్వరాల సర్వే, యాంటీ లార్వా సర్వే చేస్తూ సూచనలు చేస్తున్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో దయామణి, హెచ్‌ఈవో కేశవులు, జిల్లా ఏఎల్‌హో టీమ్ సభ్యులు గంధం రాజు, స్థానిక హెల్త్ అసిస్టెంట్లు రాములు, జహంగీర్, ఎల్‌టీ వెంకటేశ్, రవికుమార్, వైద్య సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FARM PLOTS SALE
★బాలానగర్ జడ్చర్ల బెంగుళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ప్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో, స్పాట్ రిజి॥ 7780483434.
NT-332573

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

CHANGE OF NAME
★I, JAMBULA CHANDRAKALAVATHAMMA, R/o H.No. 1-3-100/9/51, BHEEM NAGAR, GADWAL, JOGULAMBA GADWAL, TS-509125. Changed My Name As CHANDRAKALA JAMBULA, W/o. DAVALESHWAR REDDY JAMBULA.
NT-326235

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

బడుగుల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న

- అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు

గద్వాల, ఆగస్టు18: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం విరోచిత పోరాటం చేసిన గొప్పవీరుడు సర్దార్ సర్వాయిపాపన్న అని అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం సర్వాయిపాపన్న జయంతిని పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన అధికారులు, గౌడసంఘం నాయకులతో కలిసి సర్వాయిపాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయిపాపన్న మొఘల్, గోల్కొండ నవాబులను ఎదురించి తెలంగాణ కీర్తీ పతాకాన్ని ఎగురవేసిన గొప్ప వీరుడన్నారు. కార్యక్రమంలో అధికారులు రమేశ్‌బాబు, కాంతమ్మ, సరోజ, వీరభద్రప్ప, గౌడ సంఘం నాయకులు శ్రీధర్‌గౌడ్, అచ్చన్న గౌడ్, వీరన్‌గౌడ్, రవీందర్‌గౌడ్, కొండన్నగౌడ్ పాల్గొన్నారు.

మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న

వనపర్తి టౌన్, ఆగస్టు 18 : బహుజన హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సర్వాయి పాపన్న జయంతి వేడుకలను కలెక్టరేట్‌లో ఆదివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు అదనపు కలెక్టర్ నగేశ్, ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఉద్యోగ, ప్రజా సంఘాలు, గౌడ సంఘాలు , కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేర్వేరుగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ వామన్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం సంచాలకులు సుబ్బారెడ్డి, ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాశ్, గంధం నాగరాజు, పీసీసీ సభ్యులు శంకర్‌ప్రసాద్, రాజాగౌడ్, గిరిరాజా చారి, గౌడ సంఘాల నేతలు ఉన్నారు.

వనపర్తి పట్టణంలో..

వనపర్తి టౌన్, ఆగస్టు 18 : జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని కాంగ్రెస్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, కోళ్ల వెంకటేశ్, సతీశ్‌యాదవ్, సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు, ఆగస్టు 18: జమీందార్లు, జాగీర్దార్లకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసి ప్రజల గుండెల్లో సర్దార్ పాపన్నగౌడ్ చిరస్మరణీయుడిగా నిలిచాడని గ్రామీణ గౌడసంఘం అధ్యక్షుడు తిరుపతయ్యగౌడ్ అన్నారు. ఆదివారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని స్థానిక గాంధీచౌక్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధి మొగిలి శ్రీధర్‌గౌడ్ మాట్లాడారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌గౌడ్, వల్లభ్‌దాస్ అనిల్‌కుమార్‌గౌడ్, చంద్రన్నగౌడ్, బాల్‌రాజు గౌడ్, నర్సింహులుగౌడ్, గోపాల్ గౌడ్, కృష్ణయ్యగౌడ్, మల్లేశ్‌గౌడ్, రాంచంద్రయ్యగౌడ్, రాజేందర్‌గౌడ్, రాజుగౌడ్, అలవేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, దిలీప్‌గౌడ్, రాములుగౌడ్, రంజిత్‌గౌడ్ పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, ఆగస్టు 18 : సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకొని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పెబ్బేరులోని సుభాష్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళలర్పించారు. కార్యక్రమంలో అక్కి శ్రీనివాసగౌడ్, రాజశేఖర్‌గౌడ్, రామన్‌గౌడ్, సురేందర్‌గౌడ్, వెంకటన్నగౌడ్, పార్వతి, జ్యోతి పాల్గొన్నారు.

అయిజ మండలంలో..

అయిజ, ఆగస్టు 18 : పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో కల్లుగీత సహకార కార్మిక సంఘం కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి నిర్వహించారు. పాపన్నగౌడ్ చిత్రపటానికి సంఘం నేత ప్రకాశ్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గోకారి గౌడ్, ఉపాధ్యక్షుడు నాగన్నగౌడ్, సవారి గౌడ్, భూపతి గౌడ్, వెంకట్రాములు గౌడ్ పాల్గొన్నారు.

ఉండవెల్లి మండలంలో..

ఉండవెల్లి, ఆగస్టు 18 : మండలంలోని అలంపూర్ చౌరస్తాలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రేఖావెంకట్ గౌడ్, శేషన్ గౌడ్, కృష్ణగౌడ్, ఆనంద్‌గౌడ్, నర్సన్‌గౌడ్, సీపీఎం నాయకులు మద్దిలేటి, ఈదన్న తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం, ఆగస్టు 18 : బడుగు అభ్యున్నతి కోసం పోరాడిన అలుపెరగని పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం మండల అధ్యక్షుడు మహదేవన్‌గౌడ్ అన్నారు. ఆదివారం పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో పాపన్నగౌడ్ చిత్రపటానికి గౌడసంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నర్సింహగౌడ్, సురేందర్, రాములుగౌడ్, మద్దిలేటి గౌడ్, జనార్దన్ గౌడ్, నాగరాజు గౌడ్, రాజుగౌడ్, నాగరాజు గౌడ్, రాఘవేందర్ గౌడ్, రాజుగౌడ్ పాల్గొన్నారు.

ఖిల్లా ఘణపురం మండలంలో ..

ఖిల్లాఘణపురం, ఆగస్టు 18 : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఆదివారం గౌడ సంఘం మండల అధ్యక్షుడు గోదా ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి ఆ సంఘం నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సామ్య నాయక్, మాజీ సర్పంచులు వెంకటరమణ, కృష్ణయ్యగౌడ్, మన్నెంగౌడ్, బాలాంజనేయులుగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, బీజేపీ అధ్యక్షుడు బుచ్చిబాబుగౌడ్, నాయకులు క్యామ రాజు, రమేశ్, ప్రకాశ్, సత్యంగౌడ్, నరేందర్‌గౌడ్, చంద్రయ్యగౌడ్, బాబు, కమ్మరి గోపి, పెద్ద ఆంజనేయులుగౌడ్, రాజుగౌడ్, రవినాయక్, సత్యనారాయణ, రామన్‌గౌడ్, వెంకటరాములుగౌడ్, ఆంజిగౌడ్, బాలస్వామిగౌడ్, ప్రవీణ్ కుమార్‌గౌడ్ ఉన్నారు.

చిన్నంబావి మండలంలో..

చిన్నంబావి, ఆగస్టు 18 :సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఆదివారం మండలంలోని అమ్మాయిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటం, విగ్రహానికి గౌడ సంఘం నేతలు, ఆయా పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చిన్నయ్యగౌడ్, పార్థసారథిగౌడ్, ప్రభుగౌడ్, కిరణ్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, ఆంజిగౌడ్, శ్యాంగౌడ్, విష్ణుగౌడ్, దేవయ్యగౌడ్, రాకేష్‌గౌడ్ ఉన్నారు.

శాంతినగర్‌లో..

పెబ్బేరులో జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు



గద్వాలలో సర్వాయిపాపన్నగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్, గౌడసంఘం నాయకులు

వనపర్తి కలెక్టరేట్‌లో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ , ఎమ్మెల్యే

అయిజలో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కల్లుగీత సహకార కార్మిక సంఘం నాయకులు

వడ్డేపల్లి, ఆగస్టు 18 : మండల కేంద్రమైన శాంతినగర్‌లో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు రాధాకృష్ణగౌడ్, రాజోళి మండలాధ్యక్షుడు జయన్న గౌడ్ ఆధ్వర్యంలో శాంతినగర్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పరమేశ్ గౌడ్, సిద్ధయ్య గౌడ్, జి.వెంకట్రామన్ గౌడ్, యుగంధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఎర్రవల్లి చౌరస్తా, ఆగస్టు 18 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ కథనం ప్రకారం.. పవన్‌కుమార్, శివకుమార్, కట్టజనార్దన్ (25), వెంకటేశ్, వికాస్‌సాయి కారులో హైదరాబాద్ నుంచి నంద్యాల జిల్లా మహానందికి శనివారం రాత్రి బయలుదేరి వెళ్లారు. మార్గమధ్యలో ఇటిక్యాల స్టేజీ వద్ద ఆదివారం తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో కారును జాతీయ రహదారి పక్కన నిలిపి శివకుమార్, కట్ట జనార్ధన్ కారు అద్దాలు క్లీన్ చేస్తున్నారు. ఇదే సమయంలో హైదారాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చి కారును వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో శివకుమార్, కట్ట జనార్దన్‌కు తీవ్రగాయాలయ్యాయి. హైవే అంబులెన్స్‌లో కర్నూల్ దవాఖానకు తరలించగా, జనార్దన్ చికిత్స పొందుతూ మృతిచెందాడు. పవన్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కారు బోల్తా

- తృటిలో తప్పిన ప్రమాదం

ఉండవెల్లి, ఆగస్టు 18 : హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న కారు టైరు పేలడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. కర్నూల్‌కు చెందిన తరుణ్ చౌదరి తన తండ్రి చౌగలాల్‌తోపాటు ఐదుగురు కుటుంబ సభ్యులతో హైదరాబాద్ నుంచి కర్నూల్‌కు ఆదివారం వెళ్తున్నారు. ఉండవెల్లి స్టేజీ సమీపంలోకి రాగానే కారు ముందు టైరు ఒక్కసారిగా పేలడంతో డివైడర్ దాటుకొని హైదరాబాద్ వెళ్లే మరో రోడ్డుపై బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. పెను ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

కాల్వలోకి దూసుకెళ్లిన బస్సు

కాల్వలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

మానవపాడు, ఆగస్టు 18 : బైక్‌ను తప్పించబోయి ఆర్టీసీ బస్సు కాల్వలోకి దూసుకెళ్లిన ఘటనలో పెను ప్రమాదం తప్పింది. హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. మండలంలోని బోరవెల్లికి చెందిన సుదర్శన్ భార్యాపిల్లలను మానవపాడు క్రాస్‌రోడ్డులో వదిలి బైక్‌ను పార్క్ చేసేందుకు రోడ్డు దాటుతుండగా, కర్నూల్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఫరూక్‌నగర్ ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుదర్శన్‌కు గాయలయ్యాయి. చికిత్స కోసం కర్నూల్‌కు తరలించారు. బైక్‌ను తప్పించబోయిన బస్సు రోడ్డు పక్కన కాల్వలోకి దూసుకెళ్లింది. బస్సులో 20 మంది ప్రయాణికులు ఉండగా, తృటిలో పెను ప్రమాదం తప్పింది. గాయపడిన సుదర్శన్ కుటుంబ సభ్యుడు శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తెలిపారు.

అదుపుతప్పిన వాహనం

అయిజ, ఆగస్టు 18 : మండలంలోని పులికల్ రహదారిలో ఓమిని వాహనం అదుపుతప్పడంతో డ్రైవర్‌కు గాయాలైన ఘటన చోటుచేసుకున్నది. ఆదివారం మేడికొండకు చెందిన నరేందర్‌రెడ్డి ఓమిని వాహనంలో వెళ్తుండగా కల్వర్టు సమీపంలో అదుపుతప్పి రోడ్డు కిందకు వెళ్లింది. దీంతో స్వల్ప గాయాలతో నరేందర్‌రెడ్డి బయటపడ్డాడు. రోడ్డు పనులు జరుగుతున్న దృష్ట్యా వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని ఆర్‌అండ్‌బీ ఏఈ మహేశ్ తెలిపారు.

వీరవనిత..ఆదిలక్ష్మీదేవమ్మ

- తెలుగు ఉపన్యాసకుడు నాగభూషణం

గద్వాలటౌన్, ఆగస్టు 18 : నిజాం నవాబును ఎదురించిన వీర వనిత ఆదిలక్ష్మీదేవమ్మ అని తెలుగు ఉపన్యాసకులు ఎంహెచ్ నాగభూషణం అన్నారు. స్థానిక మహారాణి ఆదిలక్ష్మీదేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ.. 1946 నుంచి 1949 వరకు గద్వాల సంస్థానాన్ని పరిపాలించిన ఆదిలక్ష్మీదేవమ్మ సాహిత్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసి గద్వాలకు 'విద్వత్ గద్వాల'గా పేరు రావడానికి ఆమె కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది వెంకటేశం, శంకర్, ఎల్లాస్వామి, సురేశ్, నరేశ్‌బాబు, జగదీశ్, వేణు, జ్యోతి, సమ్మయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గద్వాలలోని డిగ్రీ కళాశాలలో ఆదిలక్ష్మీదేవమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కళాశాల సిబ్బంది

మరణంతో పోరాడి ఓడిన దీక్షిత

- రింగ్‌రోడ్డు ప్రమాదంలో మరొకరు మృతి
- ఇంకొకరి పరిస్థితి విషమం

ఆత్మకూరు, ఆగస్టు 18: నాలుగురోజుల పాటు మరణంతో పోరాడిన సాయిదీక్షిత(13) మృత్యు ఒడికి చేరింది. ఈనెల 15న హైదరాబాద్ పెద్దగోల్కొండ ఔటర్‌రింగ్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాయి దీక్షిత ఆదివారం తుదిశ్వాస విడిచింది. ఒకరోజు శంషాబాద్ దవాఖానలో వైద్యసేవలు పొందిన దీక్షిత పరిస్థితి విషమంగా ఉండడంతో శుక్రవారం నిమ్స్‌లో చేర్పించారు. పరిస్థితి మెరుగు పడుతుందనుకునే లోపే చిన్నారితల్లిని మృత్యువు కబళించింది. తల్లి నవనీతకు 8నెలల కిందటే భర్త మల్లికార్జున్ చనిపోయాడు. ఏడాది కూడా కాకుండానే రెండో కూతురు దీక్షిత మృతిచెందడడంతో కుటుంబంలో విషాదం నెలకొన్నది. నవనీతకు పెద్దకూతురు, కుమారుడు ఉన్నారు. ఈ ప్రమాదంలోనే గాయపడిన కీర్తి (26) పరిస్థితి కూడా విషమంగా ఉంది. సాయిదీక్షిత వైద్యసేవల కోసం పట్టణవాసులు ఆన్‌లైన్ ద్వారా దాదాపు రూ. 3లక్షలు విరాళాలు ఇచ్చినప్పటికీ సాయిదీక్షిత ప్రాణాలు కాపాడుకోలేకపోయామని స్థానికులు కన్నీరు పెడుతున్నారు. ఆదివారం సాయంత్రం దీక్షత అంత్య క్రియలు నిర్వహించగా పెద్ద ఎత్తున పట్టణవాసులు తరలివచ్చారు. కుటుంబసభ్యుల రోదనలు అందరినీ శోకసంద్రంలో ముంచెత్తాయి. సాయిదీక్షిత స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది.

సాయిదీక్షిత (ఫైల్)

బస్టాండ్ ఆవరణలో ప్రైవేట్ వాహనాలు నిలపొద్దు

అయిజ, ఆగస్టు 18 : ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రైవేట్ వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని గద్వాల డిపో సీఐ జోగమ్మ హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని ఆర్టీసీ ప్రాంగణాన్ని ఆమె పరిశీలించారు. బస్టాండ్ ప్రాంగణంలో అనుమతి లేకుండా ప్రైవేట్ వాహనాలు నిలిపితే పోలీసులు, ఆర్టీఏ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. బస్టాండ్ సమీపంలో పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన ట్రాఫిక్ బూత్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బస్టాండ్‌లోకి బస్సులు, ప్రయాణికులు వచ్చి, పోయే మార్గాల్లో ఇతర వాహనాలు, తోపుడు బండ్లు నిలుపకుండా చూడాలని కంట్రోలర్లను ఆదేశించారు. కార్యక్రమంలో కంట్రోలర్లు అమర్నాథ్, కృష్ణ పాల్గొన్నారు.

అయిజ బస్టాండ్‌ను పరిశీలిస్తున్న సీఐ జోగమ్మ

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఉప్పరిపల్లిలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

వనపర్తి టౌన్, ఆగస్టు 18 : మండలంలోని ఉప్పరిపల్లి గ్రామానికి చెందిన పొనకంటి చిన్నరాములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి దృష్టికి బీఆర్ఎస్ నాయకులు తీసుకెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మంత్రి పంపించిన రూ.5వేల ఆర్థికసాయాన్ని మృతుడి భార్య గోవిందమ్మ, కుమారుడికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు విష్ణు, ఆంజనేయులు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మండ్ల సుధాకర్, మాసిరెడ్డి, రాంరెడ్డి, రాములు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

కొత్తకోట, ఆగస్టు18 : మండలంలోని పామాపురం గ్రామానికి మాజీ వార్డు సభ్యుడు బాసు కుర్మన్న సతీమణి బాసు శివమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం వారి కుటుంబ సభ్యులను ఆ వార్డు సభ్యులు పరామర్శించి వారి భౌతిక దేహానికి నివాళులర్పించి రూ.17,500లు ఆర్థిక సాయం అందజేశారు.

ఎమ్మెల్యేకు రాఖీ కడుతున్న బాలభవన్ విద్యార్థులు

ఎమ్మెల్యేకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన బాలభవన్ విద్యార్థినులు

వనపర్తి టౌన్, ఆగస్టు 18 : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలభవన్ చిన్నారులు ఆదివారం ఎమ్మెల్యే మేఘారెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సెక్రోరియల్